నేరేడుచర్లలో నిమ్మరసం ఇచ్చి అప్పిరెడ్డి నిరాహార దీక్షను విరమింపజేస్తున్న మాజీ మంత్రి, ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి

అధికారులు కాంగ్రెస్ మండలాధ్యక్షులుగా వ్యవహరించొద్దు

- మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి

నేరేడుచర్ల, జనవరి 26 : అధికారులు కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షులుగా వ్యవహరించొద్దని మాజీ మంత్రి, ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి హెచ్చరించారు. పట్టణంలో అక్రమంగా అరెస్ట్ చేసిన బీఆర్ఎస్ నాయకుడు, జిల్లా డీసీసీబీ డైరెక్టర్ దొండపాటి అప్పిరెడ్డిని ఆదివారం ఆయన పరామర్శించారు. ఈ సందర్భంగా అప్పిరెడ్డి ఆమరణ నిరాహార దీక్షను నిమ్మరసం ఇచ్చి విరమింపజేసి మాట్లాడారు. మున్సిపల్ కమిషనర్ అశోశ్ రెడ్డి అప్పిరెడ్డిని అసభ్యపదజాలంతో దూషించడమే కాకుండా తిరిగి కేసు పెట్టడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. అప్పిరెడ్డికి బహిరంగ క్షమాపణ చెప్పి కేసును విరమించుకోవాలని హెచ్చరించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి బీఆర్ఎస్ నాయకులు, కార్యకకర్తలపై అధికారులను అడ్డం పెట్టుకొని దాడులు, కేసులు పెట్టి వేధించడం నిత్య కృత్యంగా మారిందని మండి పడ్డారు. బీఆర్ఎస్ కార్యకర్తలను అధికారులే కాంగ్రెస్‌లో చేరాలని, మంత్రిని కలువాలని ఒత్తిడి చేస్తున్నట్లు తమ వద్ద ఆధారాలున్నాయన్నారు. మూడేండ్ల తర్వాత బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చి ఇప్పుడున్న అధికారుల రిటైర్‌మెంట్ వరకు పాలనలోనే ఉంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. మంత్రులు, కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, వారి బంధువులు చేస్తున్న భూ ఆక్రమణలు చూసి ప్రజలు తిరుగబడుతున్నారన్నారు. గ్రామ సభల్లో ప్రజా వ్యతిరేకత స్పష్టంగా తెలిసిందన్నారు. 6 గ్యారెంటీల అమలుకు ప్రజల నుంచి ఇప్పటి వరకు మూడు సార్లు దరఖాస్తు స్వీకరించడమేంటని ప్రశ్నించారు. జనవరి 26 నుంచి పథకాలు అమలు అని చెప్పిన మంత్రులు మండలానికి ఒక గ్రామం ఎంపిక చేసి మిగతా వారికి మార్చి నుంచి ఇస్తామని ప్రజలను మరోసారి మోసం చేస్తున్నారని మండి పడ్డారు. బీఆర్ఎస్ పార్టీ చేస్తున్న ప్రజా ఉద్యమాలు చూసి భయం పట్టుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం మా నాయకులు, కార్యకర్తలపై కేసులు పెట్టి భయపెట్టాలని చూడటం తెలివి తక్కువ పని అని అన్నారు. బీఆర్ఎస్‌ను ఆపడం ఎవ్వరితరం కాదని, ఉద్యమ కాలం నుంచి ఇప్పటి వరకు మహా మహులను మట్టి కరిపించిన చరిత్ర కేసీఆర్ నాయకత్వంలోని బీఆర్ఎస్‌ది అని గుర్తు చేశారు. సమావేశంలో బీఆర్ఎస్ జిల్లా నాయకులు వెంకటనారాయణగౌడ్, మండలాధ్యక్షుడు అరిబండి సురేశ్, మాజీ జడ్పీటీసీ కొప్పుల సైదిరెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ జయబాబు, కేఎల్ రెడ్డి, పాలకవీడు పీఎస్‌సీఎస్ చైర్మన్ సత్యనారాయణరెడ్డి నాయకులు పాల్గొన్నారు.

ఇంటి వద్దే దీక్ష ప్రారంభించిన అప్పిరెడ్డి

నేరేడుచర్ల/పాలకవీడు : డీసీసీబీ జిల్లా డైరెక్టర్ దొండపాటి అప్పిరెడ్డిని అసభ్య పదజాలంతో దూషించిన మున్సిపల్ కమిషనర్‌పై కేసు నమోదు చేయాలని కోరుతూ నేరేడుచర్ల మున్సిపాలిటీ కార్యాలయం ఎదుట ఆదివారం హుజుర్‌నగర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులతో కలిసి శాంతియుతంగా చేపట్టిన ధర్నాను భగ్నం చేసి పోలీసులు అరెస్ట్ చేశారు. అరెస్ట్ అనంతరం అప్పిరెడ్డిని ఇంటి వద్ద వదిలేశారు. అయితే అప్పిరెడ్డి, బీఆర్ఎస్ నాయకులు కమిషనర్‌పై చర్యలు తీసుకునే వరకు దీక్ష విరమించమని ఇంటి వద్దే ఆమరణ దీక్ష చేపట్టగా.. పోలీసులు మళ్లీ అరెస్ట్ చేసి పాలకవీడు పోలీస్ స్టేషన్‌కు తరలించారు. పోలీసులు అదుపులోకి తీసుకొన్న వారిలో మాజీ జడ్పీటీసీ కొప్పుల సైదిరెడ్డి, బీఆర్ఎస్ మండల్యాక్షుడు సురేశ్‌బాబు, నాయకులు నాగరాజు, సైదులు, చిట్యాల శ్రీను ఉన్నారు.

కలెక్టర్ చేతులమీదుగా ప్రశంసాపత్రాలు అందుకుంటున్న కేవీకే శాస్త్రవేత్త మాధురి, మునగాల సీఐ రామకృష్ణారెడ్డి, తుంగతుర్తి సీఐ శ్రీను నాయక్

అధికారులకు ప్రశంసాపత్రాలు

గరిడేపల్లి/మునగాల/సూర్యాపేట టౌన్/తుంగతుర్తి, జనవరి 26 : కేవీకే సస్యరక్షణ శాస్త్రవేత్త డి.ఆదర్శ్, పట్టు విభాగ శాస్త్రవేత్త డాటి.మాధురి, మండలంలోని కల్మల్‌చెర్వు గ్రామానికి చెందిన ఆరోగ్యమిత్ర అమ్మనబోయిన గురుప్రసాద్, మునగాల సర్కిల్ సీఐ రామకృష్ణారెడ్డికి, సూర్యాపేట మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్‌కు, తుంగతుర్తి సీఐ శ్రీనునాయక్‌కు గణతంత్ర దినోత్సవం సందర్భంగా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ ప్రశంసాపత్రాలు అందించారు.

మున్సిపల్ కౌన్సిల్ సభ్యులకు వీడ్కోలు

నేరేడుచర్ల, జనవరి 26 : పట్టణ మున్సిపల్ కౌన్సిల్ సభ్యుల పదవీకాలం ఆదివారంతో ముగియడంతో చైర్మన్ బచ్చలకూరి ప్రకాశ్, వైస్ చైర్మన్ అలక సరిత, కౌన్సిలర్లను మున్సిపల్ కమిషనర్ అశోక్‌రెడ్డి సన్మానించారు. కార్యక్రమంలో అధికారులు, మెప్మా సిబ్బంది, శానిటేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

రామాలయంలో చోరీ

గరిడేపల్లి, జనవరి 26 : మండలంలోని ఎల్బీనగర్ గ్రామంలో సాగర్ కాల్వ పక్కన గల రామాలయంలో ఆదివారం తెల్లవారుజామున గుర్తు తెలియని వ్యక్తి చోరీకి పాల్పడినట్లు సీసీ కెమెరాల్లో రికార్డు అయ్యింది. తెల్లవారుజామున 2 గంటల సమయంలో రామాలయంలోకి ప్రవేశించి గర్భగుడి తాళాలు రాకపోవడంతో ఆవరణలో ఉన్న గుడి గంటలు, వాటర్ ట్యాప్‌లు ఎత్తుకెళ్లినట్లు స్థానికులు తెలిపారు.

సూర్యాపేట లీగల్ : కోర్టు ప్రాంగణంలో జెండా ఆవిష్కరిస్తున్న ప్రధాన న్యాయమూర్తి శ్యామ్ శ్రీ

కోదాడలో జాతీయ జెండాను ఎగురవేసిన మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్, బీఆర్ఎస్ నాయకులు

హుజూర్‌నగర్‌లో జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

హుజూర్‌నగర్ రూరల్ : వ్యవసాయశాఖ కార్యాలయంలో జెండా ఆవిష్కరిస్తున్న ఏఓ స్వర్ణ

నేరేడుచర్ల : తాసీల్దార్ కార్యాలయంలో జెండా ఆవిష్కరిస్తున్న తాసీల్దార్ సురగి సైదులు

పాలకవీడు : జెండా ఆవిష్కరించి సెల్యూట్ చేస్తున్న ఎంపీడీఓ లక్ష్మి

గరిడేపల్లి : తాసీల్దార్ కార్యాలయంలో జెండా ఆవిష్కరిస్తున్న తాసీల్దార్ బండ కవిత

ఘనంగా గణతంత్ర వేడుకలు

సూర్యాపేట, జనవరి 26 : 76వ గణతంత్ర వేడుకలను సూర్యాపేట జిల్లా వ్యాప్తంగా ఆదివారం ఘనంగా నిర్వహించారు. జిల్లా కలెక్టరేట్‌లో కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రాంబాబు, ఏఓ సుదర్శన్‌రెడ్డితో పాటు జిల్లా అధికారులు పాల్గొన్నారు. జిల్లా పరిషత్ కార్యాలయంలో ఇన్‌చార్జి సీఈఓ అప్పారావు ఆవిష్కరించారు.

సూర్యాపేట క్యాంపు కార్యాలయంలో మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి

సూర్యాపేటటౌన్ : పట్టణంలోని స్థానిక క్యాంపు కార్యాలయంలో మాజీ మంత్రి, ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి జెండా ఎగురవేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపీ బడుగుల లింగయ్యయాదవ్, మున్సిపల్ చైర్‌పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణ, నిమ్మల శ్రీనివాస్‌గౌడ్, గోపగాని వెంకటనారాయణ, వై.వెంకటేశ్వర్లు, ఉప్పల ఆనంద్, బత్తుల రమేశ్ పాల్గొన్నారు.

కోదాడటౌన్ : పట్టణంలోని దుర్గాపురంలో గల తన నివాసంలో మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత రాజ్యాంగ ఫలాలను అనుభవించడంతో పాటు బాధ్యతలను కూడా నెరవేర్చాలని, దేశ రక్షణలో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు పైడిమర్రి సత్యబాబు, పట్టణాధ్యక్షుడు నయీం, మాజీ కౌన్సిలర్లు మేదర్ లలిత, మామిడి రామారావు, సాధిక్, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ ఉపేందర్ గౌడ్, యూత్ అధ్యక్షుడు ఇమ్రాన్‌ఖాన్, మైనారిటీ అధ్యక్షుడు తాజుద్దీన్, నాయకులు, శెట్టి సురేశ్ నాయుడు, ఉద్దండు, గట్ల కోటేశ్వర్‌రావు, బత్తుల ఉపేందర్, సంగిశెట్టి గోపాల్, పిట్టల భాగ్యమ్మ, బొజ్జ గోపి, కృష్ణయ్య, పట్టణ నాయకులు పాల్గొన్నారు.

కోదాడ రూరల్ : మండలంలో తాసీల్దార్ వజీద్‌అలీ, ఎంపీడీఓ రాంచదర్‌రావు, పీఏసీఎస్ కార్యాలయాల్లో చైర్మన్లు నంబూరి సూర్యం, కొత్త రఘుపతిరావు, నలజాల శ్రీనివాసరావులు ఆయా కార్యాలయాల్లో జెండా ఎగురవేశారు.

మేళ్లచెర్వు : మండలంలోని తాసీల్దార్ కార్యాలయంలో తాసీల్దార్ జ్యోతి, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ ఖాజా అజ్గర్‌అలీ, పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ పరమేశ్ జాతీయ జెండాను ఎగురవేశారు.

మఠంపల్లి : మండలంలోని సాగర్‌సిమెంట్స్ పరిశ్రమలో 50మీటర్ల ఎత్తు, 45అడుగుల పొడవు, 30అడుగుల వెడల్పుతో ఉన్న జాతీయ జెండాను సంస్థ ఎండీ ఆనంద్‌రెడ్డి ఆవిష్కరించారు.

పాలకవీడు : మండలంలోని తాసీల్దార్ కార్యాలయంలో తాసీల్దార్ కమలాకర్, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ లక్ష్మి, పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ లక్ష్మీనారాయణ జెండా ఎగురవేశారు.

నేరేడుచర్ల : మండలంలోని తాసీల్దార్ కార్యాలయంలో తాసీల్దార్ సురగి సైదులు, మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ అశోక్‌రెడ్డి, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ సోమసుందర్‌రెడ్డి, పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ రవీందర్ జాతీయ జెండా ఎగురవేశారు.

గరిడేపల్లి : మండలంలో జరిగిన గణతంత్ర వేడుకల్లో తాసీల్దార్ బండ కవిత, ఎంపీడీఓ ఆర్.సరోజ, ఎస్ఐ చలికంటి నరేశ్ తదితరులు పాల్గొన్నారు.

చింతలపాలెం : మండలంలో తాసీల్దార్ సురేందర్‌రెడ్డి, ఎంపీడీఓ భూపాల్‌రెడ్డి, ఏఓ శశాంక్, ఎస్ఐ అంతిరెడ్డి ఆయా కార్యాలయాల్లో జెండా ఎగురవేశారు.

బీఆర్ఎస్ కార్యాలయంలో..

హుజూర్‌నగర్ : పట్టణంలోన బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మాజీ జడ్పీటీసీ కొప్పుల సైదిరెడ్డి, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ జక్కుల నాగేశ్వర్‌రావు జెండా ఎగురవేశారు. కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి అమర్, సీనియర్ నాయకులు కేఎల్ఎన్‌రెడ్డి, నాయకులు నరసింహారావు, చంద్రమౌళి, అంజి, రాము, వెంకన్న, మధు, సుందరయ్య, శ్రీనివాసచారి, చంటి, రవీందర్, అంజయ్య, రాము, అఖిల్ పాల్గొన్నారు.

మునగాల : మండలంలో తాసీల్దార్ ఆంజనేయులు, ఎంపీడీఓ రమేశ్ దీన్‌దయాల్, లైబ్రేరియన్ లలితా దేవి, సీఐ రామకృష్ణారెడ్డి, ఎస్ఐ ప్రవీణ్ కుమార్ ఇతర అధికారులు ఆయా కార్యాలయాల్లో జెండా ఆవిష్కరించారు.

మోతె : మండలంలో తాసీల్దార్ సంఘమిత్ర, ఎంపీడీఓ ఆంజనేయులు, ఎస్ఐ యాదవేందర్‌రెడ్డి, డాక్టర్ రాజేశ్ జెండా ఎగురవేశారు.

సూర్యాపేట రూరల్ : ఆర్డీఓ వేణుమాధవ రావు, ఆర్టీఓ సురేశ్‌రెడ్డి, అటవీ శాఖ అధికారి సతీశ్, ఎంపీడీఓ సంజీవ, సీఐ రాజశేఖర్ ఆయా కార్యాలయాల్లో జెండాలను ఎగురవేశారు.

సూర్యాపేట అర్బన్ : జిల్లా కేంద్రంలోని ఎస్వీ, స్పందనా డిగ్రీ కళాశాల, జయ పాఠశాల, సిటీ టాలెంట్ స్కూళ్లలో ప్రిన్సిపాళ్లు జెండా ఎగురవేశారు.

చివ్వెంల/పెన్‌పహాడ్ : మండలంలో తాసీల్దార్ కృష్ణయ్య, ఎస్ఐ మహేశ్, మండల ప్రత్యేకాధికారి జగదీశ్వర్‌రెడ్డి, డాక్టర్ భవాని, హెచ్ఎం రజితారెడ్డి ఆయా కార్యాలయాల్లో జెండా ఎగురవేశారు. పెన్‌పహాడ్ మండలంలో తాసీల్దార్ లాలూనాయక్, ఎంపీడీఓ వెంకటేశ్వర్‌రావు, ఎస్ఐ గోపికృష్ణ, ఏఓ అనిల్‌నాయక్ జెండా ఆవిష్కరించారు.

ఆత్మకూర్.ఎస్ : తాసీల్దార్ హరిశ్చంద్రప్రసాద్, ఎంపీడీఓ హసీం, ఎస్ఐ శ్రీకాంత్‌గౌడ్, ఏఓ దివ్య, హెచ్ఎం శ్రవణ్‌కుమార్‌తో జెండా ఎగరేశారు.

సూర్యాపేట లీగల్ : సూర్యాపేట కోర్టు ప్రాంగణంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి డాక్టర్ ఎ.శ్యామ్‌శ్రీ జెండాను ఎగురవేశారు. కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి ఫర్హీన్ కౌసర్, న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి పి.శ్రీవాణి, అదనపు జూనియర్ సివిల్ జడ్జి ఎన్.అపూర్వ రవళి, పబ్లిక్ ప్రాసిక్యూటర్స్ కె.లింగయ్య, కె.రాంరెడ్డి, ఎన్.సవేందర్‌కుమార్, సూర్యాపేట బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎన్.సుదర్శన్‌రెడ్డి, కార్యదర్శి పాల్గొన్నారు.

సూర్యాపేటటౌన్ : జిల్లా కేంద్రంలోని పబ్లిక్‌క్లబ్‌లో ఆర్డీఓ వేణుమాధవ్, మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ బి.శ్రీనివాస్, ఉన్నతశ్రేణి కార్యదర్శి సంతోశ్‌కుమార్ తదితరులు ఆయా కార్యాలయాల్లో జెండా ఎగురవేశారు.

తిరుమలగిరి : స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం, జడ్పీహెచ్ఎస్‌లో ఎమ్మెల్యే మందుల సామేల్ జెండా ఆవిష్కరించారు.అదే విధంగా మండల కేంద్రంలోని మాజీ ఎమ్మెల్యే గాదరి కిశోర్ కుమార్ నివాసంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు రఘునందన్‌రెడ్డి జెండా ఎగరేశారు.

తుంగతుర్తి/నాగారం : తుంగతుర్తి మండలంలో జూనియర్ సివిల్ కోర్టు ఆవరణలో జడ్జీ జి.రజిత, తాసీల్దార్ దయానందం, ఎంపీడీఓ శేషుకుమార్ ఆయా కార్యాలయాల్లో జెండా ఆవిష్కరించారు. నాగారం మండలంలో తాసీల్దార్ వి.బ్రహ్మయ్య, ఎంపీడీఓ కె.మారయ్య, సీఐ రఘువీర్‌రెడ్డి, ఎస్ఐ ఎం.ఐలయ్య జెండా ఆవిష్కరించారు. మండల కేంద్రంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు కల్లెట్లపల్లి ఉప్పలయ్య జెండా ఆవిష్కరించారు.

మద్దిరాల /నూతనకల్/ అర్వపల్లి : మద్దిరాల తాసీల్దార్ అమీన్‌సింగ్, ఎంపీడీఓ సత్యనారాయణరెడ్డి, ఎస్ఐ వీరన్న, ఏఓ అనీసా రూహి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు ఎస్ఏ రజాక్ ఆయా కార్యాలయాల్లో జెండా ఆవిష్కరించారు. నూతనకల్ తాసీల్దార్ శ్రీనివాస్‌రావు, ఎంపీడీఓ సునీత, ఏపీఎం రమణాకర్, ఎంఈఓ రాములునాయక్, టీఆర్ఎస్ మండలాధ్యక్షుడు మున్న మల్లయ్య, పశువైద్యాధికారి రవిబాబు ఆయా కార్యాలయాల్లో జెండా ఎగురవేశారు. అర్వపల్లి మండలంలో తాసీల్దార్ జక్కర్తి శ్రీనివాసులు, ఎస్ఐ బాలకృష్ణ, ఎంపీఓ గోపి, ఏఈ శ్రీకాంత్, ఏపీఓ మల్లేశ్ జెండా ఆవిష్కరించారు.

తిరుమలగిరి : జడ్పీహెచ్ఎస్‌లో జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే సామేల్

మఠంపల్లిలో : 45 అడుగుల పొడవు గల జెండాను ఆవిష్కరించిన సాగర్‌సిమెంట్స్ ఎండీ ఆనంద్‌రెడ్డి

చింతలపాలెం : జాతీయ జెండాను ఎగురవేస్తున్న తాసీల్దార్ సురేందర్‌రెడ్డి

సూర్యాపేట అర్బన్ : మున్సిపల్ కార్యాలయంలో జెండా ఆవిష్కరించిన కమిషనర్ శ్రీనివాస్

సూర్యాపేట రూరల్ : ఎంపీడీఓ కార్యాలయంలో జాతీయ జెండాకు సెల్యూట్ చేస్తున్న అధికారులు

పెన్‌పహాడ్ : : జెండా ఆవిష్కరిస్తున్న తాసీల్దార్ లాలూనాయక్

ఆత్మకూర్.ఎస్ : జెండా ఎగుర వేస్తున్న ఎంపీడీఓ హసీం

తిరుమలగిరి : మండల కేంద్రంలో జాతీయ జెండాను ఎగుర వేస్తున్న బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు రఘునందన్‌రెడ్డి

మద్దిరాల : బీఆర్ఎస్ ఆధ్వర్యంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తున్న ఆ పార్టీ మండలాధ్యక్షుడు ఎస్ఏ రజాక్

నూతనకల్ : జెండా ఆవిష్కరిస్తున్న తాసీల్దార్ శ్రీనివాస్‌రావు

పద్మశాలి సంఘం నూతన కమిటీ

తుంగతుర్తి, జనవరి 26 : మండల కేంద్రంలోని పద్మశాలి సంఘం భవన్‌లో నూతన కమిటీని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా కోట రామస్వామి, ఉపాధ్యక్షుడిగా యనగందుల గిరి, కార్యదర్శిగా పెండెం వెంకటేశ్వర్లు ఇతర కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. కార్యక్రమంలో యనగందుల శ్రీనివాస్, పెండెం మధూసూదన్, గూడూరి శ్రీనివాస్, శశిధర్, గణేశ్, సుధాకర్, మధు, ఉమేశ్, సోమయ్య, రమేశ్, సాంబశివ, రఘు, గోపి, అచ్చయ్య పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ NAMASTHE TELANGANA CLASSIFIEDS

WANTED

★ త్రినేత్ర హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్లను, చంటిపిల్లలను చూసుకొనుటకు వర్కర్లు, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం కలదు. జీతం: 18K. Ph: 8520980099 / 8520874499.
NT-327012-All

CHANGE OF NAME

I BANAVATH SAIDAMMA, W/o. SAIDA, R/o. Village Kalvapally Thanda, Miryalaguda Mandal, Nalgonda District here by state that my LIC Policy No.603736393 Records was Recorded as Banavath Saidamma, My actual & Correct Name is BANOTHU DORJI (as per my Aadhar card & Bank Account) Hence both Names are one and same.

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం... మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...

ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/- ప్రతి అదనపు లైన్‌కు 50/-

Note: 3+1 Scheme Available Minimum 4 Lines, Extra Line - Extra Amount 5% GST అదనం

పూర్తి వివరాలకు: నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం, గ్రా: చర్లపల్లి, మం: నల్లగొండ.

నల్లగొండ: 9182777626 | నల్లగొండ: 9182777635 | దేవరకొండ: 9182777635
హాలియా: 9182777059 | సూర్యాపేట: 9182777630 | ఉమ్మడి: 9182777638
మిర్యాలగూడ: 9182777059 | కోదాడ: 9182777630 | తొలుపులి: 9182777638

తుంగతుర్తి : మాట్లాడుతున్న బీఆర్ఎస్ మండలాధ్యక్షులు తాటికొండ సీతయ్య

నాగారం : సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు కల్లెట్లపల్లి ఉప్పలయ్య

రైతు మహాధర్నాను జయప్రదం చేయాలి : బీఆర్ఎస్

తుంగతుర్తి, జనవరి 26 : ఈనెల 28న నల్లగొండ జిల్లా కేంద్రంలోని క్లాక్‌టవర్ వద్ద జరిగే రైతు మహాధర్నాను జయప్రదం చేయాలని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు తాటికొండ సీతయ్య పిలుపునిచ్చారు. మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు గుండగాని రాములు గౌడ్, తునికి సాయిలు, గాజుల యాదగిరి, గుడిపాటి వీరయ్య, మల్లెపాక రాములు, తడకమళ్ల రవికుమార్, కొండగడుపుల వెంకటేశ్, బొజ్జ సాయికిరణ్, వెంకటేశ్, ఉప్పుల నాగమల్లు, గోపగాని వెంకన్న పాల్గొన్నారు.

నాగారం : రైతు మహాధర్నాను విజయవంతం చేయాలని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు కల్లెట్లపల్లి ఉప్పలయ్య పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన హాజరై మాట్లాడారు. కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గుండగాని అంబయ్య, మాజీ ఎంపీపీ కూరం మణి వెంకన్న, చిల్లర చంద్రమౌళి, దోమల బాలమల్లు, సుధాకర్, అశోక్, కన్నెబోయిన మల్లేశ్, తరాల ఆంజనేయులు, యాదగిరి, సురేశ్‌రెడ్డి, గణేశ్ పాల్గొన్నారు.

అర్వపల్లి : సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకులు

కాంగ్రెస్ మోసాలను ఎండగట్టేందుకే మహాధర్నా : బీఆర్ఎస్

అర్వపల్లి : రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన మోసాలను ఎండ గట్టేందుకు ఈ నెల 28న నల్గొండ జిల్లా కేంద్రంలో మహాధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బీఆర్ఎస్ జిల్లా నాయకుడు దావుల వీరప్రసాద్ యాదవ్, మండల అధ్యక్షుడు గుండగాని సోమేశ్‌గౌడ్ కోరారు. ఆదివారం వారు స్థానిక విలేకరులతో మాట్లాడారు. కార్యక్రమంలో ఎస్సీ సెల్ అధ్యక్షుడు సైదులు, కోటమర్తి మల్లయ్య, గ్రామశాఖ అధ్యక్షుడు వెంకన్న, కిరణ్, రవీందర నరేశ్, పెద్దయ్య, తిరుమల్, యాదయ్య, శైలేందర్, వెంకన్న, యాగనందం, నాగరాజు, సంతు, గణేశ్, లింగయ్య పాల్గొన్నారు.

కేసీఆర్ పాలనే బాగుండే

- బీఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్ వాది

సూర్యాపేట టౌన్, జనవరి 26 : కేసీఆర్ పాలనే బాగుండేనని, మార్పు పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ఒక్క ఏడాదిలోనే ప్రజలను గాలికి వదిలేసి అవినీతిలో కూరుకుపోయిందని నూతనకల్ మండలం వెంకేపల్లికి చెందిన మారోజు ఏకాంబరాచారి ఆరోపించారు. పుట్టుకతో తమది కాంగ్రెస్ కుటుంబం అని, కాంగ్రెస్ నేతల తీరుతో కలత చెంది కేసీఆర్‌కు మద్దతు తెలిపేందుకు బీఆర్ఎస్‌లో చేరుతున్నట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఏకాంబరాచారికి ఆదివారం సూర్యాపేట క్యాంపు కార్యాలయంలో మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి గులాబీ కండువా కప్పి బీఆర్ఎస్ పార్టీలోకి ఆహ్వానించారు.

ఏకాంబరా చారికి గులాబీ కండువా కప్పి, బీఆర్ఎస్ పార్టీలోకి ఆహ్వానిస్తున్న మాజీ మంత్రి, ఎమ్మెల్యే జగదీశ్‌రెడ్డి

సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ

పట్టణానికి చెందిన పలువురు బాధితులకు మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందించారు. ఆయన వెంట బీఆర్ఎస్ నాయకులున్నారు.

బీఆర్ఎస్ గ్రామ శాఖ నూతన కమిటీ

మునగాల, జనవరి 26 : మండల పరిధిలోని కృష్ణానగర్ గ్రామ బీఆర్ఎస్ పార్టీ నూతన కమిటీని మండలాధ్యక్షుడు తొగరు రమేశ్ ఆధ్వర్యంలో అదివారం ఎకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా బేతం రాజమోహన్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా గుండు వీరయ్య, ఉపాధ్యక్షులుగానర్సయ్య, మోహన్‌రావు, సెక్రటరీగా వెంకట్‌రెడ్డి, కోశాధికారిగా ధనుంజయ్‌రావుతో పాటు మరికొంత మందిన కమిటీ సభ్యులగా ఎన్నుకున్నారు. తమ ఎన్నికకు సహకరించిన మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్, మండల కమిటీకి కృతజ్ఞతలు తెలిపారు. నాయకులు లింగయ్య, లక్ష్మారెడ్డి, ఉపేందర్‌రెడ్డి, శ్రీశైలం పాల్గొన్నారు.

రాజమోహన్‌రెడ్డి